క్లుప్తంగా

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



వేడుకలో పాల్గొన్న భక్తులు

నిర్మల్‌రూరల్: మండలంలోని రత్నాపూర్ కాండ్లీ గ్రామంలో ఆదివారం శ్రీ రాజరాజేశ్వర శివాలయంలో శివపార్వతుల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఆలయం ముందు ఏకశిల ధ్వజస్తంభం ఏర్పాటు చేసి శివపార్వతుల కల్యాణం జరిపించారు. ధర్మపురి నుంచి వచ్చిన వేదపండితులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. యజ్ఞం, ధ్వజారోహణ, అన్నదానం నిర్వహించారు. భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

'ఉపాధ్యాయుడిపై ఆరోపణలు సరికాదు'

ఖానాపూర్: మండలంలోని సింగాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు బాపయ్యపై అవినీతి ఆరోపణలు చేయడం సరి కాదని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంభు అన్నారు. ఆదివారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిజాలు తెల్సుకుండా ఎంఈవో మధుసూదన్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజేశ్‌నాయక్ నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అంగన్‌వాడీ టీచర్లను వేధించినట్లు ఆధారాలుంటే చర్యలు తీసుకోవాలని తామే డిమాండ్ చేస్తామని పేర్కొన్నారు.

అర్హులందరికీ ఉచిత విద్యుత్

కుంటాల: ప్రభుత్వం గృహజ్యోతి ద్వారా అర్హులందరికీ ఉచిత విద్యుత్ అందిస్తుందని ఎంపీపీ గజ్జారాం యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం కుంటాలలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినియోగదారులకు జీరో బిల్లు కాపీలను అందజేశారు. ఎంపీడీవో అబ్దుల్ రహీం, ఏఈ శివప్రసాద్, జుట్టు లక్ష్మణ్, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రాజు, సిబ్బంది నజీర్, అఫీజ్, సతీశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అనఘాష్టమి వ్రతం

ఖానాపూర్: మండలంలోని బాదన్‌కుర్తి పంచాయతీలో ఉన్న చింతల్‌పేట్ గ్రామంలోని దత్తాత్రేయస్వామి ఆలయంలో ఆదివారం అనఘాష్టమి వ్రతం ఘనంగా నిర్వహించారు. పండితులు బొమ్మెన రాజశేఖర్‌శాస్త్రి, అనిల్‌శాస్త్రి, సతీశ్‌చారి ఆధ్వర్యంలో వ్రతం జరిపించారు. ఈ వ్రతాన్ని ఆచరిస్తే భక్తుల కోరికలు సిద్ధిస్తాయని పండితులు తెలిపారు.

బోనాల పండుగ



ఊరేగింపులో బోనాలతో భక్తులు

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న నడింపల్లె గ్రామంలో పోచమ్మ (శీతలాదేవి) సదరు బోనాల పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత నెల 29న ప్రారంభమైన పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా బోనాలను నైవేద్యంగా సమర్పించి పట్నాలు వేశారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపు నిర్వహించారు.

ముగిసిన వార్షికోత్సవం



ఆలయం వద్ద భక్తులు

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం ఆదివారం ముగిసింది. శనివారం రాత్రి భక్తులు పెద్దఎత్తున బోనాలతో ఆలయానికి వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండాడి నాగేందర్‌రావు, సభ్యులు, భక్తులు ఉన్నారు.

నేడు శివపార్వతుల కల్యాణం

లక్ష్మణచాంద: మండలంలోని బాబాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సందడి మొదలైంది. జిల్లాలోనే పురాతనమైన ఈ ఆలయంలో సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు శివపార్వతుల కల్యాణం నిర్వహించి.. జాతర ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలిపారు. మొదట గ్రామంలో శివపార్వతుల ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించి ఆలయానికి తీసుకొస్తారు. అనంతరం ప్రత్యేక పూజల అనంతరం కల్యాణం నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నంది, శివుడి విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ముధోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్
- ఊరూరా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు

భైంసాటౌన్: ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియాస్పత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల పంపిణీలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాతా,శిశు సంరక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పేదప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆస్పత్రిలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇద్రిజ్ ఘోరి, వైద్యులు అనిల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ,, ఎంపీపీ అబ్దుల్ రజాక్, మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, సోలంకి భీంరావు, మల్లేశ్వర్, బాలాజీ, పోశెట్టి, కౌన్సిలర్లు విజయ్, గౌతమ్ ఉన్నారు.

ఖానాపూర్: ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రితోపాటు పలు వార్డుల్లో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్లు, నాయకులు తొంటి శ్రీనివాస్, కిశోర్ నాయక్, పరిమి లత, సురేశ్, జన్నారపు శంకర్, షబ్బీర్‌పాషా, సలీంఖాన్ తదితరులు ఉన్నారు.

భైంసాలో చిన్నారులకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యులు భోస్లే నారాయణ్‌రావు పటేల్ పోలియో చుక్కలు వేశారు.

సోన్: మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. న్యూవెల్మల్ బొప్పారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సమత, సూపర్‌వైజర్ నిర్మల, ఏఎన్‌ఎం కల్యాణి, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, రాజమణి పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని వివిధ గ్రామాల్లో 20 కేంద్రాల్లో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. మండలంలో 3,158 మంది ఐదేళ్లలోపు చిన్నారులుండగా 3,050 మందికి పోలియో చుక్కలు వేసినట్లు పీహెచ్‌సీ వైద్యురాలు పూజారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది మహేశ్, గంగన్న, భోజన్న, సుజాత, సునీత, దీప, దేవమ్మ ఉన్నారు.



భైంసా ఏరియాస్పత్రిలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే రామారావుపటేల్



సోన్: న్యూవెల్మల్‌లో చుక్కల మందు వేస్తున్న వైద్యురాలు సమత, సిబ్బంది



కుభీర్ : పార్డి(బి)లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ లక్ష్మీబాయి, పక్కన సిబ్బంది

కుంటాల: పోలియో రహిత సమాజ నిర్మూలనకు కృషి చేయాలని ఎంపీడీవో అబ్దుల్ రహీం, వైద్యురాలు తేజస్విని పేర్కొన్నారు. కుంటాలతోపాటు గ్రామాల్లో చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి విశారద పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ అడ్వాల పద్మ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఎంపీటీసీ నర్సారెడ్డి, ముత్యంరెడ్డి, వైద్యురాలు ప్రత్యూష, రమేశ్ తదితరులు ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్, ఇలేగాం, దేగాం, మిర్జాపూర్, మహాగాం, తిమ్మాపూర్ తోపాటు ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఖలీం, తదితరులున్నారు.

పెంబి: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎంపీపీ కవిత పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు చిన్నారులకు చుక్కల మందు వేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గంగారెడ్డి, ఎంపీవో రత్నాకర్‌రావు, ఏఎన్‌ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ సింగరి కిషన్ అన్నారు. మండలంలో ఐదేళ్లలోపు చిన్నారులు 2024 మంది ఉండగా.. 1932 మందికి పోలియో చుక్కలు వేశారని పేర్కొన్నారు. వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, ఇన్‌చార్జి మెడికల్ ఆఫీసర్ చందన, ఆరోగ్య విస్తరణాధికారి వేణుగోపాల్, వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ప్రియదర్శినినగర్‌లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రం వద్ద చిన్నారుల సందడి నెలకొంది.

ముధోల్: మండలవ్యాప్తంగా 7580 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యులు ఆకాశ్ తెలిపారు. 230 మంది సిబ్బంది, 93 బూతుల్లో విధులు నిర్వర్తించగా మండల వ్యాప్తంగా 80శాతం పోలియో పంపిణీ పూర్తయిందని పేర్కొన్నారు.

కుభీర్: మండలంలో పల్స్‌పోలియో విజయవంతమైనట్లు వైద్యులు వసుంధర తెలిపారు. ఐదు రూట్లలో 224 మంది సిబ్బంది మొత్తం 5,093 చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు పేర్కొన్నారు. మండలంలో 94శాతం పూర్తయిందని.. మిగిలిన చిన్నారులకు సోమవారం సిబ్బంది ఇళ్లకు వెళ్లి వేస్తారని వెల్లడించారు.



ఖానాపూర్‌లో చైర్మన్ సత్యం, నాయకులు..



లోకేశ్వరం: మందు వేస్తున్న డాక్టర్ పూజారెడ్డి



కుంటాలలో మందు వేస్తున్న ఎంపీడీవో రహీం



లక్ష్మణచాంద పీహెచ్‌సీలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎంపీపీ పద్మ



భైంసారూరల్: వానల్‌పాడ్‌లో ఇటుకల బట్టీ వద్ద..



నిర్మల్‌లోని ప్రియదర్శినినగర్‌లో..



దస్తురాబాద్‌లో మందు వేస్తున్న ఎంపీపీ కిషన్



ముధోల్‌లో..



పెంబిలో ప్రారంభిస్తున్న ఎంపీపీ కవిత

'నాణ్యమైన బియ్యం అందించాలి'

ముధోల్: మండల కేంద్రంలోని రేషన్ దుకాణాల్లో నాసిరకమైన బియ్యం పంపిణీ చేస్తున్నారని ఎంపీటీసీ దేవోజీ భూమేశ్ ఆరోపించారు. ఆదివారం ముధోల్‌లోని రేషన్‌దుకాణాల్లో బియ్యం పరిశీలించి మాట్లాడారు. పేదలు రేషన్ బియ్యంపైనే ఆధారపడి జీవనం సాగిస్తారని.. వారికి నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలని అధికారులను కోరారు.

గుండె పోటుతో వ్యక్తి మృతి



గంగన్న(ఫైల్)

సోన్: గుండెపోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని న్యూబొప్పారం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన గురిపెల్లి గంగన్న అలియాస్ పులి గంగన్న(52) నిర్మల్ జిల్లా రైతు సేవా సహకార సంఘంలో డైరెక్టర్‌గా సేవలు అందిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం ఇంట్లో ఉండగా ఛాతిలో నొప్పి వస్తుందని కుటుంబసభ్యులకు చెప్పాడు. వారు వెంటనే చికిత్స నిమిత్తం నిర్మల్‌లోని ఓ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని పేర్కొన్నారు. ఇతడికి భార్య సాయవ్వ, కుమారుడు ప్రకాశ్(9) కూతురు భవ్యశ్రీ(8) ఉన్నారు.

'బహుజన మహాసభ విజయవంతం చేయాలి'

ఖానాపూర్: సూర్యాపేట పాతబస్టాండ్ సమీపంలో ఉన్న పబ్లిక్ క్లబ్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 10న నిర్వహించే బహుజన మహాసభ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని బహుజన మహాసభ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు పసుపుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులతోపాటు రాష్ట్ర మంత్రి సీతక్క హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని బహుజనులు తరలి రావాలని కోరారు.

గోదావరి వద్ద పారిశుధ్య పనులు

ఖానాపూర్: శివరాత్రి పండుగ నేపథ్యంలో పట్టణంలోని గోదావరి తీరంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆదేశాల మేరకు సిబ్బంది ఆదివారం పారిశుధ్య పనులు చేపట్టారు. పండుగ వేళ గోదావరిలో పుణ్యస్నానాలు చేసేందుకు వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులు దుస్తులు మార్చుకునే గదులతోపాటు షామియానాలు, స్నానం చేసేందుకు షవర్లు బిగించనున్నట్లు తెలిపారు.

పరామర్శ

నిర్మల్‌టౌన్: పట్టణంలోని శాంతినగర్ కౌన్సిలర్ సంపంగి బాలరవీందర్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ వారి నివాసంలో పరామర్శించారు. ఆదివారం పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై రవీందర్ చిత్రపటానికి నివాళులర్పించారు. వారి వెంట పూదరి శివ పలువురు నాయకులు ఉన్నారు.

'సదస్సు విజయవంతం చేయండి'



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంఘాల నాయకులు

భైంసాటౌన్: ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల సమస్యల సాధనకు ఈనెల 10న హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించే జాతీయ సదస్సును విజయవంతం చేయాలని ఆలిండియా ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం వద్ద సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. సదస్సులో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల సమస్యలపై చర్చ ఉంటుందని.. నియోజకవర్గం నుంచి ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షులు సట్వాజీ, దళిత సంఘాల నాయకులు భీంరావు, శ్రీనివాస్, ప్రకాశ్, అనంత్‌రావు, మొగిలన్న, సంతోష్, కపిల్ తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

లోకేశ్వరం: మండలంలోని గొడిసెరా గ్రామంలో ఉపాధి నిధులు రూ.ఐదు లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీటీసీ సభ్యుడు దత్తురాం పటేల్ ప్రారంభించారు. కాంగ్రెస్ మండల కన్వీనర్ గడ్డం సుదర్శన్‌రెడ్డి, సాయారెడ్డి, సుధీర్‌రెడ్డి, శ్రీనివాస్, రణదీర్ ఉన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో ఉపాధిహామీ నిధులు రూ.20లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ పద్మ ప్రారంభించారు. నాణ్యత పాటిస్తూ సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మాజీ సర్పంచ్ ముత్యంరెడ్డి, అడ్వాల రమేశ్, శ్రీనివాస్, దశగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, నాగేశ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని 14వ వార్డులో ఆదివారం ఉపాధి నిధులు రూ.14 లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయినేజీ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. బీజేపీ మండల ఇన్‌చార్జి తాటివార్ రమేశ్, దశరథ్, శ్రీనివాస్, పోతన్న, భూమేశ్, బంటిపటేల్, గంగాప్రసాద్ తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని లింబా(కె) గ్రామంలో ఉపాధి నిధులు రూ.6 లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ ఆప్క గజ్జారాంయాదవ్ భూమిపూజ చేశారు. ఎంపీడీవో రహీం, ఎంపీటీసీ సునంద గిరీశ్, న్యాయవాది నరేశ్, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, దాసరి సాయన్న, మల్లారెడ్డి, దేవిదాస్ పటేల్, దత్తుపటేల్, రాములు, ముత్యంరెడ్డి, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



ధ్రువపత్రాలతో విద్యార్థులు

ఖానాపూర్: కరాటేలో ప్రతిభ కనబర్చిన మండలంలోని మస్కాపూర్ కేజీబీవీ, మస్కాపూర్ జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలల విద్యార్థులకు ఆదివారం ధ్రువపత్రాలు, బెల్టులను ప్రదానం చేశారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 20 మందికి రెడ్‌బెల్టులు ధ్రువపత్రాలు అందించారు. మస్కాపూర్ కేజీబీవీలో జరిగిన ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, చీఫ్ ఎగ్జామినర్ తేజెందర్‌సింగ్ పాల్గొని విద్యార్థుల ప్రతిభ వీక్షించారు. రెడ్‌బెల్టు తీసుకున్నవారిలో కీర్తన, మల్లేశ్వరీ, సంజన, ప్రవళిక, సుమలత, నిత్య, త్రిష, అమూల్య, సాయికృష్ణ, దీక్షిత, అజయ్, అర్చన, గౌతమి, తుబాజర, దీక్షిత తదితరులున్నారు. ఆరు నెలలుగా ఆయా పాఠశాలల్లోని 300 మంది విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చినట్లు కరాటే మస్టార్ ఎండీ ఆరిఫ్‌ఖాన్ తెలిపారు. కరాటే శిక్షకులు రఘు, రిజక్‌సింగ్, శివకుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

ఖానాపూర్: హ్యూమన్ రైట్స్ ఖానాపూర్ నియోజకవర్గ చైర్మన్‌గా పట్టణానికి చెందిన తోట సాయికుమార్ అనే యువ న్యాయవాదిని నియమించామని ఆ సంఘం నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నేషనల్ చైర్మన్ విజయ్, నేషనల్ జనరల్ సెక్రెటరీ మనోహర్, స్టేట్ చైర్మన్ సంపత్‌గౌడ్, సౌత్ ఇండియా చైర్మన్ హనుమాగౌడ్, స్టేట్ అడ్వైజర్ మణిచరణ్.. సాయికుమార్‌కు నియామకపత్రం అందజేశారు.

ఎల్లమ్మ చెరువుకు మరమ్మతులేవి?

- వర్షాకాలంలో వరదలకు కుభీర్‌లో తెగిన ఎల్లమ్మ చెరువుకట్ట
- 500 ఎకరాల్లో పంటలకు నష్టం
- కొట్టుకుపోయిన చేపలు
- ప్రస్తుతం ఎండిపోయిన తటాకం
- కట్ట నిర్మించి.. శిఖం భూములను కాపాడాలంటున్న ప్రజలు



కట్ట తెగి నీరంతా బయటకు పోవడంతో ఎండిన చెరువు

కుభీర్: గతేడాది జులైలో కురిసిన భారీ వర్షాలకు కుభీర్ మండలకేంద్రం శివారులోని ఎల్లమ్మ చెరువు కట్ట తెగిపోయింది. దీంతో కట్ట కింద వాగుకు ఇరువైపులా వరద చేరి 500 ఎకరాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అందులో పెంచుతున్న చేపలు సైతం కొట్టుకుపోవడంతో రూ.10 లక్షల నష్టం వాటిల్లినట్లు మత్స్యకారులు పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి పరిశీలించారే తప్ప ఎలాంటి సాయం అందించలేదు.. పనులు చేపట్టలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చెరువు కట్ట పునరుద్ధరణ పనులు చేపట్టాలని రైతులు, మత్స్యకారులు కోరుతున్నారు.

50 జాలర్ల కుటుంబాలకు ఇదే దిక్కు..

మండల కేంద్రంలోని ఎల్లమ్మ చెరువులో కుభీర్ మత్స్యసహకారం సంఘం ఆధ్వర్యంలో జులై మొదటి వారంలోనే రూ.3లక్షల విలువైన చేపపిల్లలను వదిలారు. జులై 27న భారీ వర్షాలకు చెరువు కట్ట తెగిపోవడంతో ఈ చేపపిల్లలతోపాటు అంతకుముందు చెరువులో పెంచుతున్న చేపలు మొత్తం కొట్టుకుపోయాయి. దీంతో సమారు రూ.10లక్షల ఆదాయం నష్టపోయినట్లు మత్స్యకారులు పేర్కొన్నారు. తమకు నష్టపరిహారం ఇవ్వాలని అప్పటి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, కలెక్టర్‌కు విన్నవించినా నయాపైసా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చెరువును నమ్ముకొని కుభీర్‌కు చెందిన 50 జాలర్ల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని పేర్కొన్నారు.

అసంపూర్తిగా చెరువు కాల్వలు..

400 ఎకరాల శిఖం భూమి ఉన్న చెరువుకు అలుగు సక్రమంగా లేదు. చెరువు కాల్వలను రైతులు తమ భూముల్లో కలిపేసుకొని పంటలు సాగు చేస్తున్నారు. కొందరు శిఖం భూములను కబ్జా చేసుకొని చుట్టూ మట్టికట్టలు పోసుకోవడంతో వరదకు కట్ట తెగిపోయిందని మత్స్యకారులు వాపోయారు.

ఎండిన చెరువుతో మూగజీవాలకు కష్టాలు..

400 ఎకరాలుండే చెరువు ప్రస్తుతం 150 ఎకరాలకే పరిమితమైందని.. ఈసారి కట్ట తెగిపోవడంతో చెరువు ఎండిపోయిందని రైతులు పేర్కొంటున్నారు. దీంతో పశువులు తాగేందుకు చెరువులో నీళ్లు లేవు. కట్ట కింద ఉన్న చేన్లలోని బోరుబావులు పని చేయడం లేదు. ప్రభుత్వం కట్టను నిర్మిస్తే చెరువులో నీరు నిలిచి ఉపయోగపడుతుందని రైతులు, మత్స్యకారులు కోరుతున్నారు.

పంట కొట్టుకుపోయింది



నాకు చెరువు కట్ట కింద ఆరెకరాల వ్యవసాయ భూమి ఉంది. అందులో మూడెకరాల్లో ఆయిల్‌పాం మొక్కలు నాటాను. మరో మూడెకరాల్లో సోయా పంట వేయగా వరదకు మొత్తం కొట్టుకుపోయింది. చెరువు నిండి కట్ట తెగడంతో పెద్ద మొత్తంలో నష్టం వచ్చింది.

– ప్యాట లక్ష్మణ్, కుభీర్

మాకు చెరువే జీవనాధారం



మేము జులై మొదటి వారంలో రూ.3 లక్షల విలువైన చేపపిల్లలను చెరువులో వదిలిపెట్టాం. కట్ట తెగడంతో వరదకు అంతకుముందు ఉన్న చేపలు, ఈ చేపపిల్లలు మొత్తం కొట్టుకుపోయాయి. మా సంఘంలోని 50 కుటుంబాలకు ఈ చెరువే జీవనాధారం.

– శివాజీ, మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు, కుభీర్

ప్రతిపాదనలు పంపించాం

కుభీర్‌లోని ఎల్లమ్మ చెరువు, దొడర్నాలోని చెరువు పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. ఎల్లమ్మ చెరువు కట్ట మరమ్మతు చేయించేందుకు రూ.65లక్షలు, దొడర్నా చెరువు కోసం రూ.10లక్షలు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరవగానే పనులు చేపడుతాం. చెరువు శిఖం భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– రమేశ్, ఇరిగేషన్ ఏఈ, కుభీర్

ఖమ్మం తరలివెళ్లిన నాయకులు

ఖానాపూర్: ఈనెల 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించే మూడు విప్లవ పార్టీల విలీన మహాసభలకు సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య ఆధ్వర్యంలో పట్టణం నుంచి పలు గ్రామాల పార్టీ శ్రేణులు, గిరిజనులు వాహనాల్లో తరలివెళ్లారు. దేశంలోని 18 రాష్ట్రాల నుంచి హాజరు కానున్న మూడు విప్లవ పార్టీలు ఒకే వేదికపై విలీనమై దేశవ్యాప్తంగా ఒకే విప్లవ పార్టీగా మారనున్నాయని రామయ్య పేర్కొన్నారు. భీంరావు, జైవంత్, మధు, గంగాధర్, అంకుష్‌రావు, లక్ష్మన్, మోహన్, శంభు తదితరులు ఉన్నారు.

సన్మానం

కుంటాల: కుంటాల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వి.రజనీకాంత్‌ను ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో విద్యుత్ ఉద్యోగులు సన్మానించారు. ఏఈ శివప్రసాద్, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రాజు, రాజు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.